క్లుప్తంగా

వ్యాసరచన పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థినుల ప్రతిభ


విద్యార్థిని సరంజికి సర్టిఫికెట్ అందజేస్తున్న జేసీ సేతుమాధవన్

గంట్యాడ: జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో మండలంలోని మదనాపురం మోడల్ స్కూల్ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ రామకృష్ణారావు శనివారం తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా గతే డాది డిసెంబర్ 24న జిల్లా కేంద్రంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థిని జి.సరంజి ప్రథమ స్థానం, జి. సాయి శిరీష తృతీయ స్థానంలో నిలిచి నగదు బహుమతి పొందారని చెప్పారు. వీరికి జిల్లా కేంద్రంలో జేసీ సేతు మాధవన్ తన చాంబర్‌లో శుక్రవారం సర్టిఫికెట్‌లు అందజేశారు.

లింగాలవలసలో వైద్య శిబిరం


వైద్యసేవలందిస్తున్న డాక్టర్ పుష్పాంజలి, వైద్యసిబ్బంది

గజపతినగరం: మండలంలోని లింగాలవలసలో మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి పుష్పాంజలి ఆధ్వర్యంలో శనివా రం 104 వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 66 మందికి బీపీ,షుగర్, తదితర వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం


పదోతరగతి విద్యార్థులకు సూచనలు చేస్తున్న ఎంఈఓలు

వేపాడ: పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను సిద్ధం చేయాలని ఎంఈఓలు జగదీశ్వరరావు, బాల భాస్కరరావు ఉపాధ్యాయులకు సూచించారు. సోంపురం ఉన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం నిర్వహించిన స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. విద్యార్థులకు పలుసూచనలు చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. వారి వెంట హెచ్‌ఎం బి.పి.ఎ.రాజు ఉన్నారు.

గురుకులం సందర్శన


ఉపాధ్యాయినులు, ప్రిన్సిపాల్‌కు సూచనలు చేస్తున్న ఎంఈఓ శ్రీదేవి

లక్కవరపుకోట: మండలంలోని జమ్మాదేవిపేట గ్రామ సమీపంలోని జ్యోతీరావు పూలే బాలికల గురుకుల పాఠశాలను కొత్తవలస ఎంఈఓ జి.శ్రీ దేవి శనివారం సందర్శించారు. డార్మెటరీ, వంట గది, వంట సామగ్రి, కూరగాయల స్టోర్ రూమ్, తరగతి గదులను పరిశీలించారు.అనంతరం ప్రిన్సిపాల్ యు. విజయకుమార్‌పాత్రో, ఉపాధ్యాయినులతో సమావేశమయ్యారు. లెసన్ ప్లానింగ్ తప్పనిసరన్నారు. పదో తరగతిలో విద్యార్థినులు శత శాతం ఉతీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు.

సంఘాలన్నీ ప్రగతి సాధించాలి

కొత్తవలస: డ్వాక్రా సంఘాలన్నీ ప్రగతి సాధించాలని వెలుగు ఏపీఎం ఏ.వెంకటరమణ అన్నారు. డ్వాక్రా సంఘాల గ్రేడింగ్ మెరుగు పరి చేందుకు సైంటిఫిక్ గ్రేడింగ్ ఇండికేటర్స్‌పై స్థానిక వెలుగు కార్యాల యంలో వీఓఏలకు శనివారం శిక్షణ ఇచ్చారు. డ్వాక్రా సంఘాల అంతర్గత , బ్యాంకు, స్త్రీనిధి రుణాలు పొందే తీరు, వాటిని సులభ పద్ధతిలో చెల్లించే విధానాలను ఏపీఎం వివరించారు. వెలుగు సీసీ బి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

రబీలోనైనా కలిసొచ్చేనా...?

- ఇటీవల కురిసిన వర్షాలకు నిండుకుండల్లా చెరువులు
- ఎస్.కోట నియోజకవర్గంలో జోరుగా రబీ వరి ఉభాలు
- తెగుళ్లు, అకాల వర్షాలతో ఖరీఫ్ సీజన్‌లో నష్టపోయిన రైతులు


లక్కవరపుకోట మండలం లచ్చింపేటలో ఇటీవల వేసిన వరి నాట్లు

లక్కవరపుకోట: ఎస్.కోట నియోజకవర్గంలో రబీ వరి ఉభాలు ఊపందుకుంటున్నాయి. 2024 డిసెంబర్ నెలలో కురిసిన వర్షాలకు చెరువులు నిండడంతో రైతులు రబీ వరిసాగుకు సన్న ద్ధమయ్యారు. ఎల్.కోట మండలంలో రబీ సీజన్‌లో వరి సాధారణ సాగు విస్తీ ర్ణం 42 హెక్టార్లు కాగా ఎల్.కోట, గేదెలవానిపాలెం, కళ్లేపల్లి, సీతారామ పు రం, గొల్జాం, వీరభద్రపేట, లింగంపేట గ్రామాల్లో ప్రస్తుతాని కి 5 హెక్టార్లలో వరి నాట్లు పూర్తయ్యాయి. వేపాడ మండలంలో సాధారణ సాగు విస్తీర్ణం 14 హెక్టార్లు కాగా కృష్ణరాయుడుపేట, కొం డగంగుబూడి గ్రామాల్లో 5 హెక్టార్లలో, కొత్తవలస మండలంలో సాధారణ సాగు విస్తీర్ణం 12 హెక్టార్లు కాగా కంటకాపల్లి, రెల్లి గ్రామాల్లో 5 హెక్టార్లలో, ఎస్.కోట మండలంలో సాధారణ సాగు విస్తీర్ణం 12 హెక్టార్లు కాగా ధర్మవరం,మామిడిపల్లి గ్రామాల్లో నాలుగు హెక్టా ర్లలో వరి ఉభాలు వేశారు. జామి మండలంలో సాధారణ సాగు విస్తీర్ణం 13 హెక్టార్లు కాగా ప్రస్తుతానికి మూడు హెక్టార్లలో వరి నా ట్లు పూర్తయ్యాయని, కొన్ని గ్రామాల్లో దమ్ములు పట్టేందుకు రైతులు సిద్ధమవుతున్నారని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

కలిసిరాని ఖరీఫ్

2024 ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు రైతులకు కలిసి రాలేదని చెప్పొచ్చు. నారు పోసిన నాటి నుంచి నాట్లు వేసి కోత చేసే వరకు ఏ దశ లోనూ పంటకు వాతావరణం అను కూలించలేదు. రైతులను ఏదో ఒక సమస్య వెంటాడుతునే వచ్చింది. సీజన్ ప్రారంభంలో వర్షాలు లేకపోవడంతో నాట్లు ఆలస్యమయ్యాయి. మోటారు బోర్లు ఉన్న రైతు లు సకాలంలో నాట్లు వేయగలిగారు. వర్షాలపై ఆధారపడ్డ రైతులు ఆలస్యంగా, ముదిరిన నారుతో నాట్లు వేయాల్సి వచ్చింది. పంటను ప్రారంభంలో ఆకుముడత, పొడ, సుడిదోమ వంటి తెగుళ్లు ఆశించగా, కంకులు ఏర్పడే దశలో కంకి నల్లి తెగులు సో కింది. వీటి నివారణకు పురుగు మందుల కోసం రైతులు వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చింది. పంట పొట్టదశలో ఉన్నప్పుడు వరుణుడు ముఖం చాటేయడంతో ఆయిల్ ఇంజిన్లతో చెరువుల నుంచి నీటిని తోడి పంటకు తడులు అందించాల్సి వచ్చింది. కోత దశలో రెల్లరాల్చు పురుగు ఆశించింది. ఈపురుగు వరి కంకులను కొరికేయడంతో 10 నుంచి 20 శాతం పంట నేల పాలైంది. డిసెంబర్ మొదటి వారంలో వచ్చిన ఫెంగల్ తుఫాన్ పంటకు కొంత వరకు నష్టం చేయగా, మూడో వారంలో కురిసిన అకాల వర్షాలు తీవ్రనష్టాన్ని మిగిల్చాయి. పొలాల్లో ఉన్న చేను, కుప్పలు తడిసి పోయి కొన్ని చోట్ల ధాన్యం మొలకలు వచ్చాయి. ఆశించిన స్థాయిలో దిగుబడులు రాకపోవడం, వాతావరణం సహకరించకపోవడంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి సాయం కరువైంది. పెట్టుబడి సాయం కూడా రాష్ట్ర ప్రభుత్వం అందించలేదు. రబీ సీజన్ అయినా కలిసొస్తుందేమోనన్న ఆశతో కొంత మంది రైతులు వరి సాగుకు సిద్ధమవుతున్నారు.


లచ్చింపేటలో ట్రాక్టర్‌తో దమ్ము పడుతున్న రైతు


నిండుకుండలా ఎల్.కోటలోని ధర్మసాగరం చెరువు

అధిక దిగుబడులు సాధించవచ్చు

వాతావరణం అనుకూలిస్తే ఖరీఫ్ కంటే రబీ సీజన్‌లోనే వరిలో అధిక దిగుబడులు సాధించవచ్చు. దమ్ములో ఎకరానికి 20 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్, వంద కిలోల సూపర్ ఫాస్ఫేట్ చల్లాలి. దమ్ము చేసిన మూడు రోజుల తర్వాత నాట్లు వేస్తే మంచిది. దగ్గర దగ్గరగా నాట్లు వేయాలి. వ్యవసాయ సిబ్బంది సూచనలు పాటించాలి.

– ఎల్.విజయ, కొత్తవలస సబ్ డివిజన్ ఏడీఏ

అంధుల ఆరాధ్య దైవం బ్రెయిలీ


బొండపల్లి: అంబటివలసలో దివ్యాంగుడితో కేక్ కట్ చేయిస్తున్న ఉపాధ్యాయులు


చీపురుపల్లి: భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

అంధుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ అని ఎంఈఓలు అన్నారు. చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, శృంగవరపుకోట భవిత కేంద్రాల్లో, బొండపల్లి మండలంలోని అంబటివలస ప్రాథమిక పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బ్రెయిలీ చిత్రపటాలకు ఎంఈఓలు, భవిత కేంద్రం ఐఈఆ ర్‌పీలు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక అవసరాల విద్యార్థులతో కేకులు కట్ చేయించారు. ఎంఈఓలు మాట్లాడుతూ అంధుల కోసం ప్రత్యేక లిపిని కనిపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపిన దేవుడు లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు.

– చీపురుపల్లి/బొండపల్లి/చీపురుపల్లి రూరల్ (గరివిడి)/మెరకముడిదాం/శృంగవరపుకోట


మెరకముడిదాం: భవిత కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఎంఈఓలు చంద్రశేఖర్, ధర్మశ్రీను


చీపురుపల్లి రూరల్(గరివిడి): లూయిస్ బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు


శృంగవరపుకోట: ఎస్.కోటలో ర్యాలీ చేస్తున్న భవిత కేంద్రం సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు

గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

బొండపల్లి: గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్య క్షుడు పురం అప్పారావు శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గీత కార్మికులకు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయిస్తామని ప్రభుత్వ పెద్దలు చెప్పారని, నేటికీ ఆ హామీని అమలు చేయలేదని పేర్కొన్నారు. జిల్లాలో కల్లుగీత కార్మికుల జనాభా ప్రాతిపదికన తక్షణమే షాపులను కేటాయిస్తూ నోటిఫికేషన్ జారీ చేయాలని, అలాగే సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

దత్తిరాజేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ 2025 క్యాలెండర్‌ను ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శివాజీ ఉద్యోగులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ గజపతినగరం యూనిట్ అధ్యక్షుడు గేదెల నాగేశ్వరరావు, ఉద్యోగులు నవీన్,రవి, తదితరులు పాల్గొన్నారు.

సంఘాల అభివృద్ధిలో వీఓఏల పాత్ర కీలకం


చీపురుపల్లి: మాట్లాడుతున్న ఏపీడీ సావిత్రి

చీపురుపల్లి: స్వయం సహాయక సంఘాల అభివృద్ధిలో వీఓఏలు కీలకపాత్ర పోషించాలని డీఆర్‌డీఏ ఏపీడీ కె.సావిత్రి అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయం లో వీఓఏలతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల పనితీరుపై సైంటిఫిక్ గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అలాగే సంఘాలు తీసుకున్న రుణాలు సకాలంలో తిరిగి చెల్లించడంపై అవగాహన కల్పించాలన్నారు. సంఘంలోని ప్రతీ సభ్యురాలు నెలకు రూ.200 పొదుపు చెల్లించాలని చెప్పారు. వెలుగు ఏపీఎం ఎస్.అప్పలనాయుడు, స్త్రీనిధి మేనేజర్ వై.ఎర్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంఘాలన్నీ ఏ–గ్రేడ్‌లో ఉండాలి

చీపురుపల్లి రూరల్(గరివిడి): డ్వాక్రా సంఘాలన్నీ ఏ–గ్రేడ్‌లో ఉండేలా వీఓఏలు కృషి చేయాలని ఏపీడీ కె.సావిత్రి సూచించారు. గరివిడి మండల సమాఖ్య కార్యాలయంలో వీఓఏలతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికాభివృద్ధి సాధించేలా చూడాలన్నారు. సంఘాల లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. స్త్రీనిధి రుణాన్ని సభ్యులు సకాలంలో చెల్లించేలా వీఓఏలు బాధ్యతలు తీసుకోవాలని కోరారు. ఏపీఎంలు నారాయణరావు, ఎర్రి నాయుడు ,విజయలక్ష్మి, సీసీలు సత్యనారాయణ, ఆదినారాయణ పాల్గొన్నారు.

రీసర్వేపై అవగాహన


కృష్ణారాయుడుపేటలో ర్యాలీ చేస్తున్న అధికారులు, స్థానిక నాయకులు

వేపాడ: మండలంలోని కృష్ణారాయుడుపేట, ముకుందరాజపురం గ్రామాల్లో తహసీల్దార్ జె.రాములమ్మ ఆధ్వర్యంలో భూరీసర్వేపై రైతులు, ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. ముందుగా ఆయా గ్రామాల్లో ర్యాలీ చేసి, అనంతరం సభలు నిర్వహించారు. సర్పంచ్ బాలబాబు, మాజీసర్పంచ్ పైడిబాబు, ఆర్ఐ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలాగే పెదగుడిపాలలో రెవెన్యూ సదస్సు నిర్వహించి భూసమస్యలపై రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.

డ్రగ్స్‌కు బానిసకావొద్దు


ర్యాలీ చేస్తున్న గౌరీవిద్యానికేతన్ విద్యార్థులు, ఎక్సైజ్ శాఖ అధికారులు

శృంగవరపుకోట: యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎక్సైజ్ శాఖ ఎస్ఐ దస్తగిరి, ఎంఈఓ బి.సర్సింగరావు సూచించారు. మండలంలోని భవానీనగర్ వద్ద ఉన్న గౌరీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్టూడెంట్ లెడ్ మూమెంట్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. అనంతరం కాశీపట్నం, కొత్తూరు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ కె.సన్యాసినాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే

లక్కవరపుకోట: స్థానిక అంగన్‌వాడీ కేంద్రం–5లో ఐసీడీఎస్ పీఓ ఆర్.ఉమాదేవి ఆధ్వర్యంలో శనివారం ఈసీసీఈ (ఎర్లీ చైల్డ్ హుడ్ అండ్ కేర్ ఎడ్యుకేషన్)డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో మూడు నుంచి ఆరేళ్ల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించాలని పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్యాబోధనపై చిన్నారుల తల్లిదండ్రుల సమక్షంలో సిబ్బందికి అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆరేళ్లు వచ్చే వరకు అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. సహాయ సీడీపీఓ బి.లక్ష్మీబాయి, సూపర్‌వైజర్లు పి.భాగ్యలక్ష్మి, పి.రామకృష్ణమ్మ పాల్గొన్నారు.


అంగన్‌వాడీ సిబ్బంది, తల్లులకు సూచనలు చేస్తున్న సీడీపీఓలు

• ఫల అలంకరణ



ఎస్.కోటలోని గాయత్రీ దేవీ ఆలయ ప్రాంగణంలో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీదేవి,భూదేవి సమేత వేంకటేశ్వర స్వామిని శనివారం వివిధ ఫలాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

– శృంగవరపుకోట

• ఆటపాటలతో విద్య



అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు ఐసీడీఎస్ అధికారులు,సూపర్‌వైజర్లు సూ చించారు. వేపాడ మండలంలోని నీలకంఠరాజపురం,బొద్దాం, వేపాడ క్లస్టర్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం ఈసీసీఈ (ఎర్లీ చైల్డ్ హుడ్ అండ్ కేర్ ఎడ్యుకేషన్)డే నిర్వహించారు. చిన్నారులకు అందించాల్సిన పౌష్టికాహారం, విద్యాభ్యాసం, బాలింతలు, గర్భిణులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, ఆరోగ్య జాగ్రత్తలు తదితర అంశాలపై వేపాడ అంగన్ వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కామేశ్వరి అవగాహన కల్పించారు.

– వేపాడ

• దీపోత్సవం



గజపతినగరంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం స్వామివారికి అర్చకులు నవనీత సేవ, ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో దీపోత్సవం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు.

– గజపతినగరం

మద్యం దుకాణాల్లో తనిఖీలు


దావాలపేట మద్యం షాపులో తనిఖీ చేస్తున్న జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీరంగం దొర

గజపతినగరం: దావాలపేట,బోడసింగిపేటలోని ప్రభుత్వ లైసెన్స్ మద్యం దుకాణాల్లో జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరిం టెండెంట్ ఏ.శ్రీరంగందొర శనివారం తనిఖీలు నిర్వహించి, రికార్డులను పరిశీలించారు. ఎమ్మార్పీకే విక్రయించాలని షాపుల నిర్వా హకులకు సూచించారు.అవకతవకలకు పాల్పడినా, అధిక ధరకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గజపతినగరంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద 2024లో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకుని సీజ్ చేసిన మద్యం బాటిళ్లను, సారాను ధ్వంసం చేశారు. వారి వెంట ఎస్ఐ పి.ఉపేంద్ర, తదితరులున్నారు.

కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం


చీపురుపల్లి: విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే కళా వెంకటరావు


శృంగవరపుకోట: ఎస్.కోటలో విద్యార్థినులకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

చీపురుపల్లి: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అమల్లోకి తీసుకొచ్చిన మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు అన్నారు. స్థానిక జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ మద్దలి వినోద్‌బాబు, పౌరసరఫరాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గద్దే బాబూరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎస్.కోటలో..

శృంగవరపుకోట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శనివారం ప్రారంభించారు.ఎంపీపీ సొండి సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుబ్బలక్ష్మి, సర్పంచ్ సంతోషికుమారి, కూటమి నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్లస్ టూ స్కూల్‌లో పథకాన్ని హెచ్‌ఎం ప్రారంభించారు.

గుర్లలో...

గుర్ల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు శనివారం ప్రారంభించారు. తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంఈఓ భానుప్రకాష్, ప్రిన్సిపాల్ సురేష్ పాల్గొన్నారు.

కొఠారుబిల్లిలో...

గంట్యాడ: కొఠారుబిల్లి జంక్షన్‌లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా వృత్తి విద్య అధికారి భీమశంకర్ శనివారం ప్రారంభించారు. ప్రిన్సిపాల్ ఎల్.వి.ఎల్ జగన్నాథ రావు, ఎంఈఓ –2 వెంకటరావు, గంట్యాడ హైస్కూల్ హెచ్‌ఎం అలమండ ఝాన్సీ పాల్గొన్నారు.

సోమలింగాపురంలో...

మెరకముడిదాం: సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నభోజన పథకాన్ని టీడీపీ నాయకుడు కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు శనివారం ప్రారంభించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

వేపాడలో..

వేపాడ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శనివారం ప్రారంభించారు. ఎంపీడీఓ సూర్యనారాయణ, ఎంఈఓలు జగదీశ్వరరావు, బాల భాస్కరరావు, ఏపీఎం సూర్యనారాయణ, హెచ్‌ఎం వల్లీ, తదితరులు పాల్గొన్నారు.